# గృహ అవసరాలకు పెరుగుతున్న ఇంటర్‌నెట్ వాడకం

సాక్షి, బెంగళూరు: రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో ఆఫీస్ అవసరాలకే కాక గృహ అవసరాలకు కూడా ఇంటర్‌నెట్ వాడకం పెరుగుతోందని ఆట్రియా కన్వర్జేన్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ (ఏసీటీ) సీఈఓ బాలా మల్లాడి తెలిపారు. సంస్థ నూతనంగా ప్రవేశపెట్టిన 100 ఎంబీ ప్లాన్‌ను ఆయన కర్ణాటక మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పాలు, పెరుగు, తాజా కూరగాయాలను కూడా గృహిణులు ఆన్‌లైన్‌లో కొనుగోలుకు ఆసక్తి చూపిస్తుండటం వల్ల గృహ అవసరాలకు ఇంటర్‌నెట్ వాడకం పెరిగిందన్నారు. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకునే నూతన ప్లాన్‌ను మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టామని వివరించారు. ఇప్పటికే తమ సంస్థ వినియోగదారులైన వారికి ఈ ప్లాన్ సేవలను నియమిత వ్యవధి పాటు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.